క్లుప్తంగా

వైభవంగా చక్రస్నానం



గూడూరు: మండల కేంద్రంలోని శ్రీలక్ష్మీనారాయణస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం ఉదయం దోపు సేవ, మధ్యాహ్నం 12 గంటలకు వసంతోత్సవం, 1 గంటకు సమీప పాకాలవాగులో లక్ష్మీనారాయణస్వామికి చక్రస్నానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీలక్ష్మీనారాయణస్వామి సేవా సమితి సభ్యులు అధ్యక్షుడు, సర్పంచ్ నూనావత్ రమేష్‌నాయక్, ఏపూరు రవీందర్ రెడ్డి, నరేష్‌గౌడ్, భాస్కర్‌గౌడ్, నరేష్, మధుసుదన్ పాల్గొన్నారు.

లక్ష్మీనరసింహ స్వామి కల్యాణం



నెల్లికుదురు: మండలంలోని నర్సింహులగూడెం కోరగుట్టలో వెలసిన లక్ష్మీనరసింహ స్వామి కల్యాణం వేద మంత్రోచ్ఛరణల నడుమ ఆదివారం వైభవోపేతంగా నిర్వహించారు. కార్యక్రమాని బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షురాలు ఎంపీ మాలోతు కవిత, ఎమ్మెల్యే శంకర్ నాయక్ వేర్వేరుగా ప్రత్యేక పూజలు చేశారు.

బొడ్రాయి ప్రతిష్ఠాపన

మహబూబాబాద్ రూరల్: మహబూబాబాద్ మండలంలోని కంబాలపల్లి గ్రామంలో బొడ్రాయిప్రతిష్ఠాపన పూజా కార్యక్రమాలు ఆదివారం వైభవంగా నిర్వహించారు. సర్పంచ్ సంద ఈరన్న ఆధ్వర్యంలో జరిగిన బొడ్రాయి ప్రతిష్ఠాపన సందర్భంగా ఎంపీ మాలోత్ కవిత పాల్గొని గ్రామ దేవతకు పూజలు చేశారు. బొడ్రాయి ప్రతిష్ఠాపన సందర్భంగా ఓ భక్తుడు తీసుకువచ్చిన బోనంపై గల దీపం అంటుకుని యాగశాలలో మంటలు చేలరేగాయి. యాగశాల పూర్తిగా అగ్నికి ఆహుతి అయింది. ఎవరికి ప్రమాదం జరగలేదు.

పెద్దమ్మ తల్లి బోనాలు



కురవి: మండలంలోని కొత్తూరు(జీ) గ్రామంలో ముదిరాజ్ కులస్తుల ఆరాధ్యదైవం పెద్దమ్మ తల్లికి ఆదివారం అత్యంత భక్తిశ్రద్ధలతో అమ్మవారికి మహిళలు బోనాలను సమర్పించుకున్నారు. బోనాల వేడుకల్లో ఎమ్మెల్యే రెడ్యానాయక్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. సర్పంచ్ సుమలతకరుణాకర్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పూజలు



మహబూబాబాద్ రూరల్: మహబూబాబాద్ మండలంలోని గడ్డిగూడెం తండాలో ఆదివారం నిర్వహించిన ధ్వజస్తంభం, బొడ్రాయి ప్రతిష్ఠాపన కార్యక్రమంలో ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. సర్పంచ్ బానోత్ వస్రాం పాల్గొన్నారు.

21వ రోజు వీఓఏల సమ్మె

సాక్షి నెట్‌వర్క్: వీఓలు చేపట్టిన సమ్మె 21వ రోజుకు చేరుకుంది. ఆదివారం సమ్మెలో వారు మాట్లాడుతూ.. వీఓఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని, ప్రభుత్వం వీఓఏల సమస్యలు పరిష్కరించేంత వరకు పోరాటం ఆగదన్నారు.

బండ్లు తిరిగే ఉత్సవం



నర్సింహులపేట: మండల కేంద్రంలోని కపిలగిరి పర్వంతంపై వెలసిన శ్రీ లక్ష్మీనర్సింహస్వామి ఆలయ సన్నిధిలో ఆదివారం సాయంత్రం బండ్లు తిరిగే జాతర జరిగింది. బ్రహ్మోత్సవాలలో భాగంగా నర్సింహస్వామి సహిత ఆదిలక్ష్మి, చెంచులక్ష్మితో కల్యాణం జరిగిన మూడో రోజున ఆలయ ప్రాంగణంలో పెద్ద ఎత్తున మంచి ఎద్దులు, కొడేలతో బండ్లు కట్టుకొని ముస్తాబై, కొందరు ట్రాక్టర్లకు దాంట్లో మామిడి ఆకు తోరణాలు కట్టుకొని కుటుంబ సభ్యులు కూర్చొని తిరిగారు.

అర్హులందరికీ 'దళితబంధు' ఇవ్వాలి

కేసముద్రం: అర్హులై దళితులందరికీ, దళితబంధు పథకాన్ని అందించాలని నేషనల్ హ్యూమన్ రైట్స్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పానుగంటి విష్ణువర్ధన్ ఆదివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.

పన్ను వసూళ్లలో మానుకోట టాప్

- ఐదు శాతం మినహాయింపులో కూడా..
- మిగిలిన మున్సిపాలిటీల్లో అంతంత మాత్రంగానే వసూళ్లు
- జనరల్ ఫండ్‌గా దేనికైనా ఖర్చు పెట్టుకునే వెలుసుబాటు



మానుకోట మున్సిపాలిటీ కార్యాలయం

మహబూబాబాద్: గత ఆర్థిక సంవత్సరం వంద శాతం పన్నుల వసూళ్లలో నాలుగు మున్సిపాలిటీలు విఫలమయ్యాయి. ఐదుశాతం మినహాయింపుతో పన్ను చెల్లించే విషయంలో మానుకోట మున్సిపాలిటీ చాలా వరకు సక్సెస్ కాగా మిగిలిన మున్సిపాలిటీలు ఆ విషయంలో వెనుకబడ్డాయి. పన్నుల డబ్బులు జనరల్ ఫండ్‌గా దేనికైనా ఖర్చు చేసే వెసులుబాటు ఉంటుంది.

జిల్లాలో మానుకోట, డోర్నకల్, మరిపెడ, తొర్రూర్ మున్సిపాలిటీలు ఉన్నాయి. కాగా గత ఆర్థిక సంవత్సరం (2022–23)లో వందశాతం పన్నుల వసూళ్లలో ఏది కూడా సక్సెస్ కాలేదు. ఆ విషయంలోనూ మానుకోట మున్సిపాలిటీనే మెరుగు. రూ 4.12కోట్లకు రూ 3.58 కోట్లు వసూళ్లు (87శాతం) చేసింది. డోర్నకల్ మున్సిపాలిటీలో రూ79.80లక్షలకు రూ 59.75 లక్షలు వసూలు చేసి 81.97 శాతంగా నమోదైంది. మిగిలిన రెండు మున్సిపాలిటీలో కూడా అదే పరిస్థితి ఉంది. వంద శాతం పన్నుల వసూళ్ల విషయంలో మిగిలిన మూడు మున్సిపాలిటీలతో చూస్తే మానుకోటనే టాప్.

ఐదు శాతం మినహాయింపులోనూ..

ఆర్థిక సంవత్సరం ముగిసిన తర్వాత ప్రతి సంవత్సరం ఏప్రిల్ నెల మొత్తం ఐదు శాతం మినహాయింపుతో ఆస్తి పన్ను చెల్లించే అవకాశం ప్రభుత్వం కల్పిస్తుంది. అది కూడా బకాయి ఉన్న వారికి కాకుండా గత ఆర్థిక సంవత్సరం వరకు పన్ను పూర్తిగా చెల్లించిన వారికి అవకాశం కల్పించింది. దాని ప్రకారం మానుకోట మున్సిపాలిటీ పరిధిలో 21,755 గృహాలు ఉండగా ఈ ఆర్థిక సంవత్సరం కూడా రూ.4.12కోట్లకు ఐదుశాతం మినహాయింపుతో ఒక్క నెలలోనే (2890గృహాల) కోటి నలభై మూడు లక్షల పన్నులు వసూళ్లు అయ్యాయి. 35.1శాతం పన్నులు వసూళ్లు చేసి ఆ విషయంలో నాలుగు మున్సిపాలిటీలో మొదటి స్థానంలో నిలిచింది. డోర్నకల్ మున్సిపాటీలో ఈ ఆర్థిక సంవత్సరం రూ.79.80లక్షల టార్గెట్ కాగా ఐదుశాతం మినహాయింపుతో 120 గృహాలకు సంబంధించిన గృహ యజమానులు సుమారు రూ.5లక్షల వరకు చెల్లించి ఐదుశాతంగా నమోదు అయిన్నట్లు అధికారులు చెబుతున్నారు. మరిపెడ మున్సిపాలిటీలో ఈ ఆర్థిక సంవత్సరం కోటి రూపాయల టార్గెట్ ఉండగా ఐదుశాతం మినహాయింపుతో రూ.24లక్షల వసూళ్లు చేసి 24శాతం నమోదు అయినట్లు అధికారులు తెలిపారు. తొర్రూర్ మున్సిపాలిటీలో గత ఆర్థిక సంవత్సరం పన్నుల వసూళ్లలో వంద శాతం పూర్తికాలేదు. ఐదు శాతం వసూళ్లలలో కూడా అంతంత మాత్రమే.

హైదరాబాద్ తరలిన బీఎస్పీ శ్రేణులు



కురవి నుంచి వెళ్తున్న నాయకులు

కురవి: బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో జరిగిన భరోసా సభకు ఆదివారం కురవి, సీరోలు మండలాల నుంచి బీఎస్పీ శ్రేణులు ప్రత్యేక బస్సుల్లో తరలివెళ్లారు. కార్యక్రమంలో బీఎస్పీ జిల్లా ఉపాధ్యక్షుడు తగరం నాగన్న, ఐతం ఉపేందర్, మహేష్, శ్రీరామ్, ఆనందరావు, వీరన్న, జగదీశ్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

నెల్లికుదురు: హైదరాబాద్‌లోని సరూర్ నగర్ స్టేడియంలో జరుతున్న తెలంగాణ భరోసా సభకు జిల్లా నుంచి బీఎస్పీ కార్యకర్తలు తరలి వెళ్లారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి దార్ల శివరాజ్, నాయకులు ఉపేందర్, కృష్ణవేణి, ప్రసాద్, లక్ష్మణ్, చాణక్య, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

పెద్దవంగర: మండల కేంద్ర నుంచి భరోసా యాత్రకు బీఎస్పీ మండల కన్వీనర్ రాంపాక కిరణ్, జనగామ జిల్లా మాజీ అధ్యక్షుడు యాసారపు ప్రవీణ్, పాలకుర్తి నియోజకవర్గ కోశాధికారి రాంపాక అనిల్, నాయకులు మల్లేష్, సతీష్, రమేష్, తదితరులు వెళ్లారు.

మరిపెడ: హైదరాబాద్‌లో నిర్వహించే తెలంగాణ భరోసా సభకు మరిపెడలో బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు తేజావత్ అభినాయక్ వాహనాలకు జెండా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఐనాల పరశురాములు, కొండ్రు పరశురాములు, కృష్ణమూర్తి, సువార్త, బాసునాయక్, నవీన్, వెంకన్న, సాయికిరణ్, తదితరులు పాల్గొన్నారు.

అవినీతికి పాల్పడిన ఎమ్మెల్యేల పేర్లు బయటపెట్టాలి



దీక్ష చేస్తున్న నాయకులు

మహబూబాబాద్: దళితబంధులో అవినీతికి పాల్పడిన ఎమ్మెల్యే పేర్లను బయట పెట్టాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి డి.అనిల్ డిమాండ్ చేశారు. ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన దీక్ష చేపట్టారు. ఈసందర్భంగా అనిల్ మాట్లాడుతూ.. అవినీతి పాల్పడిన ఎమ్మెల్యేల పేర్లను గవర్నర్ తెప్పించుకోవాలన్నారు. సీఎం కేసీఆరే తన నోటి నుంచి దళితబంధులో అవినీతికి పాల్పడిన ఎమ్మెల్యేల జాబితా తన వద్ద ఉందని అన్నారు. వారి పేర్లను బయట పెట్టకపోతే ఆందోళనలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు రమేష్, సంజీవ, అంజిబాబు, బిక్షపతి, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

'యూత్ డిక్లరేషన్' విజయవంతం చేయాలి



మహబూబాబాద్ రూరల్: మాట్లాడుతున్న తేజావత్ బెల్లయ్య నాయక్

మహబూబాబాద్ రూరల్: నిరుద్యోగ యువతరానికి భరోసానిస్తూ హైదరాబాద్‌లో జరగనున్న యువ సంఘర్షణ సభ యూత్ డిక్లరేషన్ సభకు వేలాదిగా యువత హాజరై విజయవంతం చేయాలని టీపీసీసీ సీనియర్ అధికార ప్రతినిధి డాక్టర్ తేజావత్ బెల్లయ్య నాయక్ అన్నారు. జిల్లా కేంద్రంలో క్యాంపు కార్యాలయంలో ఆదివారం ఆయన మాట్లాడారు. నిరుద్యోగులకు కేసీఆర్ ఇచ్చిన హామీలన్నీ ఎండమావులే, నీటి మూటలే అని విమర్శించారు. బయ్యారం ఉక్కు పరిశ్రమ ఏమైందన్నారు. ఆ పరిశ్రమతో జిల్లాలో 20వేల నిరుద్యోగులకు ఉద్యోగాలు వస్తాయన్నారు. సమావేశంలో మాజీ జెడ్పీటీసీ జిన్నారెడ్డి వెంకటేశ్వర్లు, రైతు సంఘం రాష్ట్ర కోఆర్డినేటర్ పెరుమాండ్ల గుట్టయ్య గౌడ్, ఓబీసీ జిల్లా అధ్యక్షులు మేకల వీరన్నయాదవ్, ఎస్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకట్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగ సభకు తరలిరండి

గార్ల: హైదరాబాద్‌లో నేడు నిర్వహించే నిరుద్యోగ సభకు జిల్లాలోని నిరుద్యోగులు అధిక సంఖ్యలో తరలిరావాలని టీపీసీసీ సభ్యులు రావూరి వెంకట్రామయ్య పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్లపల్లి కృష్ణగౌడ్, ఎంపీటీసీ మాలోత్ వెంకట్‌లాల్, తదితరులు పాల్గొన్నారు.

గంగారం : తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగుల కోసం టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో నేడు (సోమవారం) చలో హైదరాబాద్ సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జాడి వెంకటేశ్వర్లు తెలిపారు.

ప్రశాంతంగా ఏకలవ్య ప్రవేశ పరీక్ష

బయ్యారం: బయ్యారం ఏకలవ్య మోడల్ పాఠశాలలో 6, 7 తరగతులకు ఆదివారం నామాలపాడులో ప్రశాంతంగా ప్రవేశ పరీక్ష నిర్వహించారు. ఆరో తరగతికి 503 మంది విద్యార్థులకు గాను 460 మంది విద్యార్థులు, ఏడో తరగతిలో 500 మంది విద్యార్థులకు గాను 451 మంది విద్యార్థులు పరీక్షకు హాజరైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ రవిబాబు తెలిపారు.

14న హనుమాన్ శోభాయాత్ర

మహబూబాబాద్ రూరల్: మానుకోటలో హిందూ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 14వ తేదీన హనుమాన్ శోభాయాత్ర నిర్వహిస్తున్నామని కార్యక్రమ నిర్వాహకులు ఆదివారం శోభాయాత్ర పోస్టర్లను ఆవిష్కరించారు. లక్ష్మణరావు, శ్యాంసుందర్ శర్మ, భద్రీనాథ్, ఇందుభారతి పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రం ప్రారంభించాలి

గార్ల: గార్లలో రబీ వరిధాన్యం కొనుగోలు కేంద్రం వెంటనే ప్రారంభించాలని సీపీఐ రాష్ట్ర కమిటీ సభ్యులు కట్టెబోయిన శ్రీనివాసరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం రైతులు ఆరబోసుకున్న వరిధాన్యం కల్లాలను ఆయన సందర్శించి మాట్లాడారు. తడిసిన వరిధాన్యంను సైతం ప్రభుత్వం కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి వెంకన్న, శ్రీనివాస్, రమేష్, జనార్దన్, సుధాకర్‌రెడ్డి, బిక్షమయ్య పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



నెల్లికుదురు: 1997-98 బ్యాచ్ విద్యార్థులు..



మరిపెడ: 2003-04 బ్యాచ్ విద్యార్థులు

పలు మండలాల్లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాలు ఆదివారం ఘనంగా నిర్వహించుకున్నారు. చాలా ఏళ్ల తర్వాత పూర్వ విద్యార్థులు కలుసుకొని ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు.

\- నెల్లికుదురు/మరిపెడ/గార్ల



గార్ల హైస్కూల్లో 1988-89 బ్యాచ్..

చదువును మించిన ఆస్తి లేదు



శిక్షణ కేంద్రం ప్రారంభిస్తున్న భూపాల్‌నాయక్

మహబూబాబాద్: చదువును మించిన ఆస్తి లేదని, ఆస్తుల కంటే చదువు మిన్న అనే సూక్తిని ఆచరణలో తీసుకుని సంస్థ ద్వారా పేద విద్యార్థులకు చేయూత అందించడం జరుగుతుందని కిసాన్ పరివార్ సంస్థ అధినేత భూపాల్‌నాయక్ అన్నారు. సంస్థ దాని అనుబంధ రూరల్ డిజిటల్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో కంప్యూటర్ శిక్షణ కేంద్రంను ఏర్పాటు చేయగా ఆదివారం భూపాల్ నాయక్ ప్రారంభించారు. ఈసందర్భంగా చదువులో ప్రతిభ కనబరుస్తూ పేదికరంలో ఉన్న చాలా మంది విద్యార్థుల ఫీజులను సంస్థ ద్వారా చెల్లిస్తున్నామన్నారు. కంప్యూటర్ శిక్షణ కేంద్రంలో ఒక్క సంవత్సరం ఫీజు తల్లిదండ్రులు చెల్లిస్తే మరో సంవత్సరం సంస్థ చెల్లిస్తుందన్నారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధి అచ్చుతరావు, జిల్లా ప్రతినిధి సింగారపు సతీష్‌కుమార్, సచిన్, ఉపేందర్, వెంకటరమణ, కిరణ్ పాల్గొన్నారు.

'అల్లూరి'ని ఆదర్శంగా తీసుకోవాలి



బయ్యారం: నివాళులర్పిస్తున్న నాయకులు

బయ్యారం: మండలంలోని బాల్యాతండాలో మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు వర్ధంతి వేడుకలను ఆదివారం పీవైఎల్, ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఏఐకేఎంఎస్ రాష్ట్ర కోశాధికారి నందగిరి వెంకటేశ్వర్లు, పీవైఎల్ మాజీ రాష్ట్ర అధ్యక్షుడు సక్రు, వెంకన్న, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

కొత్తగూడ: అన్యాయాలను, అణిచివేతను ఎదురించడంలో యువత అల్లూరి సీతారామరాజును ఆదర్శంగా తీసుకోవాలని పీవైఎల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాకేష్ అన్నారు. ఆదివారం సీతారామరాజు వర్ధంతిని సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు శ్రీశైలం, వెంకన్న, సాంబరాజు, వంశీ, సుధాకర్ పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

టవర్ నిర్మాణం ఆపాలి

మహబూబాబాద్: 22వార్డులో ఇప్పటికే ఒక టవర్ ఉందని, మరొకటి నిర్మాణం చేయడం సరికాదని దాంతో రేడియేషన్ పెరిగి ఆరోగ్య సమస్యలు వస్తాయని ఆ నిర్మాణం నిలిపి వేయాలని సీపీఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి.అజయ్‌సారథి రెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం టవర్ నిర్మాణ పనులను వార్డు ప్రజలు అడ్డుకున్నారు. కార్యక్రమంలో షబ్బీర్, జాఫర్, జాకీర్, సర్వర్, బాబా, అనిల్, వెంకన్న, పెరుగు కుమార్, రమణ, తదితరులు పాల్గొన్నారు.

దేశాన్ని రక్షించుకుందాం

మరిపెడ: పాసిస్టు కేంద్ర ప్రభుత్వాన్ని పారదోలి దేశాన్ని రక్షించుకుందామని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లా సుధాకర్‌రెడ్డి అన్నారు. బీజేపీ హఠావో దేశ్‌కి బచావో కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోగుల శ్రీనివాస్‌గౌడ్, మండల కార్యదర్శి బాలకృష్ణ, నాయకులు అబ్దుల్ రషీద్, యాకయ్య, వెంకన్న, రాములు, తదితరులు పాల్గొన్నారు.

హజ్ యాత్రికులకు సన్మానం

మరిపెడ: మరిపెడ నుంచి హజ్‌యాత్రకు వెళ్తున్న యాత్రికులకు ఒక రోజు శిక్షణ తరగతులు నిర్వహించి సన్మానించారు. ఈ సందర్భంగా మౌలానాబది ఉజ్జుమానోమాని మాట్లాడుతూ. ఈనెల 9న హజ్ యాత్రకు బయలుదేరుతున్న యాత్రికులు జిల్లా నుంచి 14, ఖమ్మం జిల్లా నుంచి 32 మంది వెళ్తున్నట్లు తెలిపారు.

కర్ణాటక ఎన్నికల ప్రచారంలో నెహ్రూనాయక్

డోర్నకల్: కర్ణాటక రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో రాయచూర్ ఎస్టీ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని పతేపూర్ గ్రామంలో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలని కోరుతూ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకుడు మాళోత్ నెహ్రూనాయక్ ప్రచారం నిర్వహిస్తున్నాడు.

బీఆర్‌ఎస్‌ను విమర్శిస్తే సహించం

కురవి: బీఆర్‌ఎస్‌ను విమర్శిస్తే సహించబోమని రాజోలు సర్పంచ్ షేక్ మస్తాన్, నాయకులు ఈడిగపల్లి వీరేందర్, కలకోట రాము, బస్వ వీరేష్ అన్నారు. ఆదివారం వారు మాట్లాడుతూ.. గ్రామంలో సీపీఎం నాయకులు బీఆర్‌ఎస్‌పై చేసిన విమర్శలు అర్థరహితమని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు యాదగిరి, ఉపేందర్, వెంకన్న, సతీష్, నాగన్న, రవి పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో ఎద్దు మృతి

మహబూబాబాద్ రూరల్: మండంలోని లక్ష్మాతండాకు చెందిన బానోత్ శ్రీను అనే రైతు తన ఎద్దును పొలం పనుల కోసం తీసుకెళ్తున్న క్రమంలో రోడ్డు ప్రక్కనే గల కరెంట్ డీబీకి సంబంధించిన ఎర్త్‌వైర్ ఎద్దు కాలికి తగలడంతో అక్కడికక్కడే మృతి చెందింది. ఎద్దు విలువ రూ.70వేలు ఉంటుందని బాధిత రైతు విలపించాడు

పరిహారం అందించాలి

కేసముద్రం: అకాలవర్షాలతో నష్టపోయిన పంటలకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిహారం అందించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి విజయసారథి డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలోని కోరుకొండపల్లి గ్రామంలో అకాల వర్షాలతో దెబ్బతిన్న వరి, మొక్కజొన్న పంటలను సీపీఐ నాయకులు పరిశీలించాడు. కార్యక్రమంలో మండల కార్యదర్శి శేఖర్, రైతులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల సందర్శన

పెద్దవంగర: మండలంలోని చిన్నవంగర గ్రామంతో పాటు ఎల్బీతండా, బీసీ తండాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతు సమన్వయ కమిటీ మండల మండల సభ్యులు కొండపల్లి విజయ్‌పాల్ రెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య సందర్శించారు. కార్యక్రమంలో ఉపేందర్‌రెడ్డి, దేవేందర్, పూల్‌సింగ్, శేఖర్, రవి పాల్గొన్నారు.

వేములవాడకు బస్సు ఏర్పాటు అభినందనీయం

కేసముద్రం: మహబూబాబాద్ నుంచి కేసముద్రం మీదుగా వేములవాడకు ఆర్టీసీ బస్సు సర్వీస్‌ను ఏర్పాటు చేయడం అభినందనీయమని తెలంగాణ వాచ్‌డాగ్ వ్యవస్థాపక అధ్యక్షుడు చిట్యాల వీరన్న ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

నార్మల్ డెలివరీలతో ఆరోగ్యం

గార్ల: నార్మల్ డెలివరీలతో మహిళలు ఆరోగ్యకరంగా ఉంటారని సీహెచ్‌సీ డాక్టర్ హనుమంతరావు అన్నారు. ఆదివారం ఉపేంద్రకు సీహెచ్‌సీలో ద్వారకా నార్మల్ డెలివరీ ద్వారా పండంటి మగ బిడ్డకు జన్మనిచ్చింది. అనంతరం ఆమెకు కేసీఆర్ కిట్ అందజేశారు.

ఆర్టీసీ బస్సు.. ట్రాకింగ్

- స్మార్ట్‌ఫోన్‌లో యాప్ ద్వారా పూర్తి సమాచారం
- ప్రస్తుతం ఎక్స్‌ప్రెస్ బస్సులకు..
- త్వరలో 'పల్లె వెలుగు'లకు అమలు



ఆర్టీసీ ట్రాకింగ్‌యాప్

నెహ్రూసెంటర్: ఆర్టీసీ బస్సు బయల్దేరిన సమయం.. ఎక్కడ వరకు చేరుకుంది.. ఎన్ని గంటలకు బస్‌స్టేషన్‌కు చేరుకుంటుందనే విషయాలు ప్రయాణికులు తెలుసుకునేలా ఆర్టీసీ ఏర్పాటు చేసిన యాప్ ద్వారా ప్రస్తుతం సులభతరం కానుంది. దీంతో స్మార్ట్‌ఫోన్ ఉంటే చాలు ఆర్టీసీ ట్రాకింగ్ యాప్ ద్వారా బస్సు ఎక్కడ ఉంది ఎప్పుడు చేరుకుంటుందనే విషయాన్ని తెలుసుకునేందుకు వీలుంటుంది. ఇప్పటి వరకు రైలు ట్రాకింగ్ యాప్ ఉంది. దీంతో రైలు ఎక్కడ ఉందో తెలుసుకుని సమయానికి వెళ్లి రైలు ఎక్కడ చూస్తున్నాం. అదే తరహాలో ఆర్టీసీ కూడా బస్సు ట్రాకింగ్ యాప్‌ను అమలులోకి తీసుకువచ్చింది.

యాప్ డౌన్‌లోడ్ ఇలా...

స్మార్ట్‌ఫోన్ ప్లేస్టోర్‌లో టీఎస్ ఆర్టీసీ ట్రాకింగ్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలి. యాప్‌లో బస్సు వెళ్తున్న, నిలుపు, స్టేజీలా వివరాలు యాప్‌లో కనిపిస్తాయి. యాప్‌లో సీటీ కాకుండా జిల్లా అనే దానిపై క్లిక్ చేసి బస్సు నంబర్ ఎంటర్ చేయాలి. దీంతో బస్సు చేరుకోవాల్సిన గమ్యానికి ఎంతదూరంలో ఉందో తెలుసుకోవచ్చే. అంతేకాకుండా బస్సు టిక్కెట్‌లను కూడా రిజర్వేషన్ చేసుకునే అవకాశం ఉంది. బస్సు ఎక్కడ ఉంది. ఎన్ని కిలోమీటర్ల దూరంలో ఉంది అనే సమాచారం స్మార్ట్‌ఫోన్ ద్వారా బస్సు నంబర్‌తో చూసుకోవచ్చు. ఇప్పటి వరకు సీటీ కేంద్రాలకు పరిమితమైన యాప్ సమాచారం ప్రస్తుతం జిల్లా కేంద్రాలల్లో ఎక్స్‌ప్రెస్ బస్సుల ట్రాకింగ్ లభిస్తుంది. త్వరలో పల్లె వెలుగు బస్సుల ట్రాకింగ్ కూడా తెలుసుకోవచ్చని ఆర్టీసీ అధికారులు తెలుపుతున్నారు.

ప్రయాణికులకు అందుబాటులో సమాచారం

టీఎస్ ఆర్టీసీ ఆధ్వర్యంలో అందుబాటులోకి తీసుకువచ్చిన ఈ యాప్ ఆర్టీసీ బస్సులో ప్రయాణించే ప్రయాణికులకు సమాచారం తెలుసుకునేలా ఉపయోగకరంగా ఉంటుంది. ప్రస్తుతం ఎక్స్‌ప్రెస్ బస్సులకు ఈ ట్రాకింగ్ అమలవుతుంది. త్వరలోనే పల్లెవెలుగు బస్సులకు కూడా అమలుకానుంది. ఆర్టీసీ ఆదరించి అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలి.

\- విజయ్, ఆర్టీసీ డీఎం, మహబూబాబాద్

వంటావార్పుతో జేపీఎస్‌ల నిరసన



కేసముద్రంలో..



గార్లలో..

ఎంపీడీఓ కార్యాలయం ప్రాంగణంలో పంచాయతీ కార్యదర్శులు ఆదివారం వంటావార్పు కార్యక్రమం చేపట్టి నిరసన తెలిపారు. దీక్షకు పలుసంఘాల నాయకులు మద్దతు తెలిపారు. సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె కొనసాగిస్తామని తెలిపారు. - సాక్షి నెట్‌వర్క్

అమరవీరుల ఆశయాలను కొనసాగించాలి

మహబూబాబాద్ రూరల్: దేశం కోసం అమరత్వం పొందిన స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలను నేటి యువత కొనసాగించాలని స్వాతంత్ర్య సమరయోధులు, వారి వారసులు కోరారు. దేశవ్యాప్తంగా ప్రతి నెల మొదటి ఆదివారం రోజున ఉదయం జాతీయ గీతాలపన, ప్రతిజ్ఞ, అమరవీరులకు నివాళులర్పిస్తున్నారు. ఇందులో భాగంగా జిల్లా కేంద్రంలోని కన్యకా పరమేశ్వరి దేవాలయం ఆవరణంలోని గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించారు. కార్యక్రమంలో స్వాతంత్ర్య సమరయోధులు రాపర్తి యాదగిరి, లింగారెడ్డి, రామస్వామి, నరసింహారెడ్డి, వారసులు రవీంద్రగుప్తా, ముత్తిలింగం, నేలకుర్తి వెంకటరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఈదురు గాలులకు కూలిన చెట్లు





కూలిన చెట్టును తొలగిస్తున్న ఎస్సై, పూసలతండాలో కూలిన రేకుల ఇల్లు

గార్ల: గార్ల మండలంలో ఆదివారం ఈదర గాలులు, భారీవర్షానికి గార్ల నుంచి డోర్నకల్ వెళ్లే బీటీ రహదారికి చెట్లు కూలి అడ్డంగా పడటంతో 2గంటల పాటు ట్రాఫిక్ జామ్ అయ్యింది. దీంతో ఎస్సై బానోత్ వెంకన్న సిబ్బందితో, స్థానికుల సహాయంతో చెట్లను తొలగించారు. మర్రిగూడెం పంచాయతీ పూసలతండాలో రేకుల ఇళ్లు కూలిపోవడంతో ఎంపీపీ శివాజీచౌహాన్ సందర్శించారు.